**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల శుక్రవారం 23 మే 2025 పేజీలు : 5 వెల : 2.00


## యువ వికాసం పథకం మంజూరు పత్రాలు

# పంపిణీపై ముఖ్య నాయకుల దృష్టి



రాజీవ్ యువ వికాసం పథకానికి బ్యాంకర్లు సహకరించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కోరారు. హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమితి సమావేశంలో పాల్గొన్న భట్టి.జూన్ 2వ తేదీన ఐదు లక్షల మంది యువతకు రాజీవ్ యువ వికాసం పథకం మంజూరు పత్రాలు పంపిణీ చేయాలనే లక్ష్యాన్ని చేరుకోవడంలో బ్యాంకర్ల తోడ్పాటు అవసరమన్నారు. ఐదు లక్షల యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రూ. 6,250 కోట్లు సబ్సిడీతో ఈ పథకం అమలు చేస్తున్నట్టు తెలిపారు. ఐదు లక్షల మంది నిరుద్యోగ యువతకు రుణాలు అందించే లక్ష్యంతో రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేయనున్నట్లు వెల్లడించారు. జూన్ 2న రాజీవ్ యువ వికాసం రుణాల మంజూరు లేఖలు పంపిణీ చేయనున్నామని.. పథకం అమలును సమన్వయం చేయడానికి రాష్ట్ర స్థాయి నోడల్ అధికారిని నియమించాలని ఆయన బ్యాంకులను కోరారు.తెలంగాణలోని ప్రజా ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఇందులో ఉద్యానవన పంటలకు పెద్దపీట వేస్తున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు. రైతుల రుణ భారాన్ని తగ్గించేందుకు రూ. 21 వేల కోట్ల రూపాయల రైతు రుణమాఫీకి సంబంధించిన నిధులను ఇప్పటికే బ్యాంకుల్లో జమ చేశామని.. రైతు భరోసా ద్వారా రైతులకు పెట్టుబడి సాయం అందిస్తున్నామని తెలిపారు.అలాగే రైతు బీమా ప్రీమియం డబ్బులు ప్రభుత్వం కడుతుందని భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రాబోయే ఐదేళ్లలో మహిళా సంఘాలకు లక్షల కోట్లు వడ్డీ రహిత రుణాలుగా ఇస్తూ మానవ వనరుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిందని తెలిపారు. విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ఏర్పాటు చేస్తున్నామని, పరిశ్రమల కోసం ట్రైనింగ్ అందిస్తున్నామని తెలిపారు.మూసీ నదిని పునర్జీవం చేయడానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నట్లు, ఔటర్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రోడ్ మధ్య పారిశ్రామిక అభివృద్ధి కోసం వివిధ క్లస్టర్ల ఏర్పాట్లపై ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు భట్టి విక్రమార్క తెలిపారు.

# కాళేశ్వరంలో గాలివాన బీభత్సం




కాళేశ్వరంలో గాలివాన బీభత్సం సృష్టించింది.సాయంత్రం 4 గంటల నుంచి ఈదురుగాలులతో కూడిన వర్షం పడడంతో టెంట్లు, చలువ పందిళ్లు, ప్రచార బోర్డులు, విద్యుత్ లైట్లు అమర్చిన స్టాండ్లు కూలిపోయాయి. పార్కింగ్ ప్లేస్‌లన్నీ బురదమయంగా మారడంతో వాహనాలను బయటకు తీసేందుకు భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. జేసీబీ సాయంతో లాగుతూ ఒక్కో వాహనాన్ని బయటకు తీశారు. బలమైన గాలులు వీయడంతో ఫ్లెక్సీలు, బ్యానర్లు కిందపడిపోవడంతో వెహికల్స్ రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. విద్యుత్ లైట్లు అమర్చిన స్టాండ్లు పడిపోవడంతో కరెంట్ సరఫరా నిలిచిపోయింది. కలెక్టర్ రాహుల్‌శర్మ స్వయంగా తిరుగుతూ సహాయక చర్యలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్లపై గుంతల్లో నీరు నిల్వ ఉ ఒడకుండా స్టోన్ డస్ట్ పోయాలని ఇంజినీర్లను ఆదేశించారు. భక్తులకు అత్యవసర సేవలు అందించేందుకు జిల్లా యంత్రాంగం అలర్ట్‌గా ఉండాలని సూచించారు. భక్తులు జాగ్రత్తగా ఉండాలని, ఆఫీసర్ల సూచనలు పాటించాలని చెప్పారు.

## మన దేశం వైపు చూడాలంటే శత్రువులకు దడ పుట్టాలి



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాకిస్తాన్‌పై మరోసారి తీవ్రస్తాయిలో ఫైర్ అయ్యారు. ఏప్రిల్ 22న జరిగిన దాడికి జవాబు కేవలం 22 నిమిషాల్లోనే ఇచ్చామన్నారు. 9 పెద్ద ఉగ్రస్థావరాలను ధ్వంసం చేశామని.. మన ఆడబిడ్డల సింధూరం తుడిచేస్తే ఏం జరుగుతుందో మన శత్రువులతో పాటు ప్రపంచానికి కూడా తెలిసొచ్చిందన్నారు. మన మహిళల సింధూరం తుడిచేందుకు వచ్చిన వాళ్లను మట్టిలో కలిపేశామన్నారు మోదీ. భారత్ మౌనంగా ఉంటుందనుకున్న వాళ్లు ఇప్పుడు భయపడుతున్నారన్నారు. ఈ ఆపరేషన్ విజయవంతం కావడంతో దేశ ప్రజలంతా గర్విస్తున్నారని ప్రధాని మోదీ.. రాజస్థాన్‌లోని బికనేర్‌లో జరిగిన బహిరంగ సభలో పేర్కొన్నారు. భారత్‌ది కేవలం ఆక్రోశం మాత్రమే కాదన్నారు ప్రధాని మోదీ. ఇది సమర్థ భారత్ రౌద్ర రూపమని.. ఇదే నవ భారతమని తెలిపారు. పాకిస్తాన్‌తో ఎలాంటి చర్చలు ఉండవన్నారు మోదీ. ఒకవేళ చర్చలు జరిగితే కేవలం పీవోకే (పాక్ ఆక్రమిత కాశ్మీర్) మీదే జరుగుతాయని స్పష్టం చేశారు. పాక్‌కు చుక్క నీటిని కూడా వదిలేదిలేదన్నారు. ప్రపంచంలోని ఏ శక్తి ఈ విషయంలో మనల్ని ఆపలేదని స్పష్టం చేశారు.నా నరాల్లో రక్తం కాదు, సిందూరం మరుగుతోంది" అని మోదీ ఉద్ఘాటించారు. ఉగ్రవాదంపై పోరాటంలో భారత్ ఐక్యంగా ఉంది. పహల్గామ్ దాడి తూటాలు 140 కోట్ల మంది భారతీయుల గుండెల్లో గుచ్చుకున్నాయని.. ఈ ఘటనతో దేశ ప్రజల రక్తం మరిగిపోయిందని మోదీ పేర్కొన్నారు. త్రివిధదళాలకు తమ ప్రభుత్వం పూర్తి స్వేచ్ఛ ఇచ్చిందన్నారు. సమర్థవంతంగా త్రివిధదళాలు పాక్‌ను చావుదెబ్బ కొట్టాయని మోదీ పేర్కొన్నారు. సాయుధ దళాలకు ఇచ్చిన స్వేచ్ఛా హస్తం ఫలితంగా పాకిస్తాన్ మోకరిల్లిందని మోదీ పేర్కొన్నారు. తన మైండ్ కూల్ గా ఉన్నా.. రక్తం మరుగుతూ ఉంటుందని.. ఈ విషయాన్ని పాక్ మరిచిపోవద్దని హెచ్చరించారు. భారతదేశం ఉగ్రవాద దాడి జరిగితే.. ప్రతీకారం బలంగా తీర్చుకుంటామని.. వదిలిపెట్టమని పేర్కొన్నారు.

## తెలంగాణాలో మరో ఐదు రోజులూ

# కురుస్తాయన్న వాతావరణ శాఖ




తెలంగాణా రాష్ట్రంలో జోరుగా వర్షాలు కురుస్తున్నాయి. మంగళవారం రాత్రి నుంచే కొన్ని జిల్లాల్లో మొదలైన వర్షాలు.. బుధవారం ఉదయానికి రాష్ట్రమంతటా వ్యాపించాయి. అన్ని జిల్లాల్లోనూ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. వరంగల్, నల్గొండ, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, మెదక్, సంగారెడ్డి, సూర్యాపేట జిల్లాల్లో భారీ వర్షపాతం నమోదైంది. ఒక్క భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మాత్రమే వర్షపాతం పెద్దగా నమోదు కాలేదు. అత్యధికంగా వరంగల్ జిల్లా కల్లెడలో 8.4 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.అదే జిల్లా మంగళవారిపేటలో 7.7, నల్గొండ జిల్లా తిరుమలగిరిలో 7.7, మహబూబాబాద్ జిల్లా కొత్తగూడలో 7.4, వరంగల్?జిల్లా చెన్నారావుపేటలో 6.7, సూర్యాపేట జిల్లా బలరాం తండాలో 6.7, పెద్దపల్లి జిల్లా ఆకెనపల్లిలో 6.6, కామారెడ్డి జిల్లా బోమనదేవిపల్లిలో 6.3, నల్గొండ జిల్లా నకిరేకల్‌లో 6, సిద్దిపేట జిల్లా అంగడి కిష్టాపూర్, మెదక్ జిల్లా మాసాయిపేటల్లో 6 సెంటీమీటర్ల చొప్పున వర్షపాతం నమోదైంది.అరేబియా సముద్రంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం.. అల్పపీడనంగా మారుతున్నది. అది కూడా 36 గంటల్లో వాయుగుండంగా మరింత బలపడనుంది. వీటి ప్రభావంతో రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి. కేరళలోకి మరో మూడు రోజుల్లోనే రుతుపవనాలు ప్రవేశించేందుకు అనుకూలంగా వాతావరణం ఉన్నట్టు వాతావరణ శాఖ వెల్లడించింది.ప్రస్తుతం దక్షిణ అరేబియా సముద్రం, మాల్దీవులు, కొమొరిన్, దక్షిణ, మధ్య బంగాళాఖాతంలోని మరిన్ని ప్రాంతాలకు విస్తరించాయని పేర్కొంది. ప్రస్తుతం అల్పపీడనం ఏర్పడుతుండడంతో రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నట్టు వాతావరణ శాఖ పేర్కొంది. ఈ క్రమంలోనే వచ్చే మూడు రోజుల్లోనే నైరుతి రుతుపవనాలు ఇటు కేరళతో పాటు తమిళనాడులోకి ప్రవేశించే అవకాశాలు మెండుగా ఉన్నాయని పేర్కొంది. దాని ప్రభావంతోనే దక్షిణాదిన జోరుగా వర్షాలు కురుస్తున్నట్టు వెల్లడించింది.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net

MANA VAARTHA

MINISTRY OF NEW AND RENEWABLE ENERGY

సోలార్ గృహ విద్యుత్ ఉత్పత్తి రంగంలో
సరికొత్త శకం...
మన జమ్మికుంటలో...
PM-సూర్య ఘర్ మఫ్ట్ బిజిలీ యోజన

తక్కువ ఖర్చుతో సోలార్ ప్యానల్స్
ఎంపిక కోసం ఇప్పడే సంప్రదించండి...

SOLAR HOME
కార్తీకేయ సోలార్ పవర్

సిటికేబుల్ లైన్, పద్మశాలి భవన్ ప్రక్కన, పాత గ్రేన్ మార్కెట్ రోడ్, జమ్మికుంట.
సెల్ : 98499 96007 - బచ్చు తిరుపతి
సెల్ : 98496 58606 - కంకణాల సురేందర్‌రెడ్డి

ప్రధాన మంత్రి సూర్య ఘర్ ఉచిత సోలార్ విద్యుత్ ఉత్పత్తి పథకంలో భాగంగా ప్రతి ఇంటిపై 3KW యూనిట్‌ని ఇన్‌స్టాల్ చేయడం ద్వారా నెలకు 300 ఆపైన విద్యుత్ యూనిట్స్‌ని ఉత్పత్తి చేసి కేంద్ర ప్రభుత్వ వారు అందించే 78,000 రూ॥ సబ్సిడీని అందుకోవచ్చు.

ప్రొడక్ట్ వారంటీ వివరాలు :
- 25-30 సం॥ల ప్యానెల్ వారంటీ
- 7-10 సం॥ల ఇన్వర్టర్ వారంటీ మరియు 5 సంవత్సరాల సర్వీస్ వారంటీ

కావలసిన ఏరియా రూఫ్ టాప్ మీద లేదా రేకుల షెడ్ మీద 200-250 SFT

V-GUARD | TATA POWER SOLAROOF | adani Solar | PREMIER SOLAR

3KW యూనిట్‌ని పూర్తి ప్రాజెక్ట్ ధర రూ॥ 2,10,000/- మరియు 10,000/- రూ॥ ప్రతి కస్టమర్‌కు అదనంగా ఖర్చు అవుతుంది

1. Load Expansion Charges Rs. 1650/- per kilowatt (Expansion up to 3kilo watt by Customer)
2. Net Metering Charges Rs. 2950/-
3. TS REDCO fees Rs. 1850/-
4. Civil work cost approximately Rs. 2000/-

EMI ఆప్షన్ అందుబాటులో ఉంది

SBI | Union Bank of India | TGB

Prime Minister Surya Ghar Yojana Scheme

| S.No | Solar System Capacity | Total Project Cost (Customer To Pay Vendor) | DISCOM Feasibility Charges (Pay Online) | Govt. Subsidy (Will be credited to Customer A/C) | Effective Cost for Customer after Receiving Subsidy |
|---|---|---|---|---|---|
| 1 | 1 KW | ₹ 83,000/- | ₹ 2,950/- | ₹ 30,000/- | ₹ 55,950/- |
| 2 | 2 KW | ₹1,44,000/- | ₹ 2,950/- | ₹ 60,000/- | ₹ 86,950/- |
| 3 | 3 KW | ₹2,06,400/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 1,31,350/- |
| 4 | 4 KW | ₹2,59,600/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 1,84,550/- |
| 5 | 5 KW | ₹3,24,500/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 2,49,450/- |
| 6 | 6 KW | ₹3,89,400/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 3,14,350/- |
| 7 | 7 KW | ₹4,54,300/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 3,79,250/- |
| 8 | 8 KW | ₹5,19,200/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 4,44,150/- |
| 9 | 9 KW | ₹5,84,100/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 5,09,050/- |
| 10 | 10 KW | ₹6,49,000/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 5,73,950/- |

# కాషాయమయమైన కొండగట్టు క్షేత్రం



**–లక్షలాదిగా తరలి వచ్చిన భక్తులు**
**– నేటితో ప్రశాంతంగా ఉత్సవాలు ముగింపు**
**–మల్యాల. మే 22(మన వార్త ప్రతినిధి)**

కోరిన కోర్కెలు తీర్చి కొంగుబంగారంగా విరాజిల్లుతున్న కొండగట్టు ఆంజనేయ స్వామి సన్నిధానంలో హనుమాన్ పెద్ద జయంతి ఉత్సవాలు గత మూడు రోజుల నుంచి కన్నుల పండగగా జరుగుతున్నాయి. ఇక నేటితో ఉత్సవాలు ప్రశాంతంగా ముగిశాయి. చివరి రోజు అయిన గురువారం స్వామి వారిని భద్రాద్రి రామయ్య శేష వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించినట్లు ఆలయ స్థానాచార్యులు కపిందర్ తెలిపారు. నేడు స్వామివారి మూలమూర్తికి పంచామృతాలతో అభిషేకం, సహస్ర నాగవల్లి దళఅర్చన జరిపారు. యాగశాలలో మహా పూర్ణాహుతి, ఊంజల సేవ, మంత్రపుష్పం, సామూహిక భజన నిర్వహించారు. సాయంత్రం కుంకుమార్చన ఓడి బియ్యం సహస్ర దీపాలంకరణ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. లక్షలాదిగా తరలివచిన దీక్షాపరులతో కొండగట్టు క్షేత్రం పులకించిపోయింది. ఆలయ పరిసరాలన్నీ రామనామ స్మరణతో మారుమోగాయి. సుదూర ప్రాంతాల నుంచి కాలినడకన వచ్చిన భక్తులు, దీక్షపరులతో క్యూలైన్లు కిక్కిరిసిపోయాయి. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్యూలైన్ల ద్వారా భక్తులు నేరుగా కళ్యాణ కట్టకు చేరుకొని, మాలవిరమణ చేసి, తలనీలాలు సమర్పించారు. అనంతరం కోనేటిలో పుణ్యస్నానమాచరించి, తమ ఇష్టదైవం అంజన్నను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో కొండగట్టు పరిసరాలన్నీ కాషాయవర్ణంగా మారాయి.



భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. కోనేటిలో ప్రతి మూడు గంటలకు ఒకసారి నీటిని మార్చారు. వాహనాల పార్కింగ్ తో భక్తులకు ఇబ్బంది కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా ఏడు ప్రసాద కౌంటర్లను ఓపెన్ చేశారు. పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అడుగడుగునా కట్టుదిట్టమైన భద్రతల నడుమ భక్తులను దర్శనానికి అనుమతించారు. దీంతో ఉత్సవాలు ప్రశాంతంగా ముగియడంతో భక్తులు తిరుగు ప్రయాణమయ్యారు.

# హనుమాన్ నామస్మరణతో మారుమోగిన అన్నాస్ పల్లి గ్రామం



**మే 22. మన వార్త ప్రతినిధి**
**–హనుమాన్ జయంతి నందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా..**

హనుమాన్ జయంతి సందర్భంగా కడ్తాల మండలంలోని అన్నాస్పల్లి గ్రామం హనుమాన్ నామస్మరణతోమారుమోగింది.. ఈ సందర్భంగా ఆలయంలో డీసీసీబీ డైరెక్టర్, ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా కుటుంబ సభ్యులతో కలిసి అన్నాస్పల్లి ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు హెూమాలు, అష్టోత్తర నామాలు, అభిషేకాలు హనుమాన్ చాలీసా పారాయణం సుందరకాండ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గంప వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ ఆంజనేయస్వామిని ఆరాధిస్తే సకల పాపాలు తొలగిపోయి శుభాలు కలుగుతాయని దీంతో విముక్తి లభిస్తుందని అన్నారు. హనుమంతుని ఆరాధించేవారు ఉపవాస దీక్షలు చేసి ప్రత్యేక పూజలు చేస్తారని ఆయన అన్నారు. అదేవిధంగా ఆంజనేయ స్వామి భక్త బృందం భజన మండలి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అభిషేకాలు పూజలు నిర్వహించారు.హనుమాన్ చాలీసా సుందరకాండ పారాయణాన్ని పఠించి గ్రామమంతా చిన్న పెద్ద తేడా లేకుండా భక్తి పరవశంతో హనుమాన్ పూజల్లో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో బాచిరెడ్డి వెంకటరెడ్డి, కొర్పుల లక్ష్మారెడ్డి, మాజీ ఎంపిటిసి లచ్చిరాం నాయక్, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు జోగు వీరయ్య, నాయకులు గంప శ్రీనివాస్ గుప్తా, చాట వెంకటేష్, మురళీకృష్ణ, పర్వతాలు, కేశవులు, భక్తమండలి భజన మండలి నాయకులు మురళి, నారాయణ, కృష్ణ, రామకృష్ణ, ఆలయ అధ్యక్షులు రాజు, బ్రహ్మం, శ్రీను, ఆంజనేయ స్వామి భక్తులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పాత్రికేయుల సమస్యలపై సమిష్టి పోరు



**–రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య...**
**జగిత్యాల, మే 22(మనవార్త )**

రాష్ట్రంలోని జర్నలిస్టులకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) సంఘం ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. పాత్రికేయుల సమస్యల పై సమిష్టి పోరాటానికి సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. జర్నలిస్టులు ఎవరికీ భయపడకుండా ధైర్యంగా ముందుకు వచ్చి సంఘంలో సభ్యత్వం పొందడం ద్వారా సంఘాన్ని బలోపేతం చేయాలని ఆయన కోరారు. గురువారం జగిత్యాలలో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ముఖ్య నేతల సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితులు దయనీయంగా మారుతున్నాయని, ముఖ్యంగా గ్రామీణ విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా ద్రోహం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా ఇంత వరకు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించలేదని అన్నారు. జర్నలిస్టులంతా ఏకమై రాబోయే రోజుల్లో సమస్యలపై బలమైన పోరాటం చేయడానికి సిద్ధం కావాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రెండు జర్నలిస్టు సంఘాలు పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలను విస్మరించాయని ఆయన విమర్శించారు. అలాంటి సంఘాల పట్ల జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలన్నారు. చిన్న, పెద్ద పత్రికల జర్నలిస్టులు, యువ జర్నలిస్టులు, ఇతర సంఘాల నుంచి పెద్దఎత్తున టీడబ్ల్యూజేఎఫ్ లో చేరుతున్నారని చెప్పారు. రాబోయే రెండు మాసాల్లో అన్ని జిల్లా మహాసభలు పూర్తి చేసి పెద్ద ఎత్తున రాష్ట్ర మహాసభ జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వల్లాల జగన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ద్యావర సంజీవ రాజు, వేములవాడ నియోజకవర్గం అధ్యక్షుడు తొగరి కరుణాకర్, జగిత్యాల జిల్లా సంయుక్త కార్యదర్శులు రేణిగుంట శ్రీనివాస్, రాగం రమేష్ తదితరులు పాల్గొన్నారు. సన్నాహక కమిటీ ఏర్పాటు:–తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా మహాసభ నిర్వహణకు ఐదుగురు సభ్యులతో సన్నాహక కమిటీ ఏర్పడింది. ఈ కమిటీలో ద్యావర సంజీవ రాజు, ఎ. కిషన్ రెడ్డి, ఆర్.శ్రీనివాస్, రాగం రమేష్, ఎ.లింగారెడ్డి సభ్యులుగా ఉన్నారు.

# చందుర్తి మండలంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం



**వేములవాడ , మే 22 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం యొక్క, బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు మే 22న చందుర్తి మండలం, చందుర్తి గ్రామం, రైతు వేదికలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు " కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు పంటలకు సిఫార్సు చేసిన మోతాదులోనే యూరియాను వినియోగించాలని , అధిక మోతాదులో యూరియా వాడకం వలన కలిగే నష్టాలను వివరిస్తూ, పచ్చిరొట్ట ఎరువులు, వర్మీ కంపోస్ట్, పేడ ఎరువులను వినియోగించాలని సూచించారు. భూసార పరీక్షల ఫలితాలను బట్టి పంటలకు ఎరువులను వాడడం వలన సాగు ఖర్చు తగ్గించడమే కాకుండా, చీడ పీడల ఉధృతిని బట్టి సరియైన మోతాదులో రసాయనిక మందులను వాడడం మరియు జీవ ఎరవుల పై అవగాహన కల్పించారు. అలాగే వరిలో నాణ్యమైన సన్నం రకం మరియు దొడ్డు రకాలు, అగ్గి తెగులును తట్టుకునే రకాలు గురి%శీ%ఛి తెలపడం జరగింది . పంటల్లో సమగ్ర సస్యరక్షణ పద్ధతులను పాటించడం, పంట వైఫల్యాల సమయంలో పంట భీమా పొందే విధీ విధానాలను మరియు రసాయనిక మందుల కొనుగోలు రసీదులను భద్రపరచడం యొక్క ఆవశ్యకతను విపులంగా వివరించారు. సుస్థిరమైన వ్యవసాయంలో పంట మార్పిడి యొక్క ప్రాముఖ్యతను, సాగునీటి యాజమాన్యం, పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలను నాటడం, కోతుల నుండి పంటను కాపాడుట, మరియు కశేరుక కీటకాల, నిర్వహణపై సమాచారాన్ని వివరించారు. రైతులు వ్యవసాయ శాస్త్రవేత్తలతో మరియు అధికారులతో పంటకు సంబంధించిన విషయాలపై చర్చించి సందేహాలను నివృత్తి చేసుకున్నారు. అనంతరం శాస్త్రవేత్తలు, రైతులు, అధికారులు, ఈ కార్యక్రమంలో తెలుసుకున్న అంశాలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల, సిరిసిల్ల, వ్యవసాయ శాస్త్రవేత్తలు, డా. కె. కనక దుర్గ మరియు కె. భవ్యశ్రీ., ఏ.డీ.ఏ . జె. రామా రావు , ఏ.యం.సి. చైర్మన్ హెచ్ . తిరుపతి , వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం ; హార్టికల్చర్ ఆఫీసర్ లోకేష్ , విద్యార్థులు, ఆర్. ఆశిష్ మరియు జె. శిరీష , రైతులు, మరియు మహిళా రైతులు పాల్గొన్నారు.

# హనుమాన్ భక్తులకు పండ్లు, మినరల్ వాటర్ పంపిణీ, మై వేములవాడ చారిటబుల్ ట్రస్




**వేములవాడ , మే 22 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

దాతల సహకారంతోలి హనుమాన్ దీక్ష తీసుకుని కొండగట్టుకు హనుమాన్ జయంతి సందర్భంగా పాదయాత్రగా వెళ్లే స్వాములకు చల్లని మినరల్ వాటర్ మరియూ అరటిపండ్లు అందించడం జరిగిందని ఇట్టి కార్యక్రమానికి సహకారం అందించిన దాతలకు ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు డాక్టర్ రవీందర్, మహమ్మద్ అబ్దుల్ రఫిక్ పాత సంతోష్, ప్రతాప నటరాజు, పొలాస రాజేందర్, పసుల శ్రీనివాస్, సగ్గు రాహుల్, వొద్యాల వేణు వనపర్తి కరుణాకర్, పిన్నింటి హనుమాండ్లు, జిల్లా రమేష్, రాజేశం, దెబ్బేటి రాజు, చేకుర్తి నవీన్, మాడిశెట్టి రమాదేవి గోపీ దంపతులు పాల్గొన్నారు.

# చీపుర్లు కాదు బిఆర్ఎస్ నేతలను చెప్పులతో కొట్టే రోజులు త్వరలోనే



**–గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్..**
**గజ్వేల్ మే 22 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

జిల్లా యంత్రాంగం ప్రత్యేక కృషితో ధాన్యం కొనుగోలు సజావుగా సాగుతూ మూడు రోజుల్లోనే డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేస్తుండగా, పనికి మాలిన బిఆర్ఎస్ నేతలు రైతులను రెచ్చగొడుతున్నట్లు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మండల పరిధిలోని ఆయా ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేసి రైస్ మిల్లులకు పంపిస్తుండగా, జీర్ణించుకోలేని కొందరు నేతలు గతాన్ని మరిచి దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లు విమర్శించారు. ముఖ్యంగా గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ నేతలను చీపుర్లు, చెప్పులతో కొట్టడం ఖాయమని అన్నారు. గజ్వేల్ ఎమ్మెల్యే కెసిఆర్ ప్రజాధనాన్ని గత 18 నెలలుగా వేతనం, ఇతర అలవెన్సులు పొందుతూ గజ్వేల్ ప్రజలను పట్టించుకోవడంలేదని ఎద్దేవా చేశారు. అయితే ప్రతిపక్ష నేత హెూదా కలిగిన ఆయనను బయటకు తేలేని ఈ దద్దమ్మ నేతలకు కాంగ్రెస్ సర్కార్, సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించే నైతిక హక్కు లేదని నిలదీశారు. వరి వేస్తే ఉరే అన్న బిఆర్ఎస్ నేతలు, ఇప్పటి ఎమ్మెల్సీ, అప్పటి కలెక్టర్ వెంకట్రాంరెడ్డిని ముందు నిలదీసి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దకు రావాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో రైతులు సంతోషంగా ఉండడాన్ని జీర్ణించుకోలేని గజ్వేల్ బిఆర్ఎస్ నేతలు తమ ఉనికి కాపాడుకోవడానికి ప్రయత్నిస్తుండగా, కాలేశ్వరం అవినీతితో కేసీఆర్ జైలుకు వెళ్లడం ఖాయమని తెలిపారు. గత పదేండ్ల కాలంలో కేసీఆర్ కేవలం రూ లక్ష రుణమాఫీ చేయకపోగా, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఏకకాలంలో రూ రెండు లక్షలు పంట రుణమాఫీ చేసిందని గుర్తు చేశారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో భ్రష్టు పట్టించి రూ లక్షల కోట్లు దోచుకున్న కెసిఆర్ కుటుంబానికి గజ్వేల్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు అండగా నిలుస్తుండడాన్ని ప్రజలు గుర్తించాలని చెప్పారు. గజ్వేల్ లోని అర్హులైన పేదలకు ఇండ్లు ఇవ్వలేని ఈ పనికిమాలిన నేతలు ఏ ముఖం పెట్టుకొని తిరుగుతున్నారని ప్రశ్నించారు. అయితే గజ్వేల్ అభివృద్ధి, ముంపు బాధితులు, నిర్వాసితుల పేరిట జరిగిన వందల కోట్ల అవినీతిపై త్వరలోనే ఫిర్యాదు చేసి దర్యాప్తు జరిపిస్తామని హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలో కమిషన్ల కోసం గ్రూపులు కట్టిన ఈ నేతలు గ్రామాల్లో తిరుగుతుండడాన్ని చూసి ప్రజలు నవ్వుకుంటున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సుఖేందర్ రెడ్డి కర్ణకార్ రెడ్డి యూత్ కాంగ్రెస్ గజ్వేల్ నియోజక వర్గ అధ్యక్షుడు అజహర్ గడేపల్లి శ్రీను జంగం రమేష్ గౌడ్ అజ్గర్ లక్ష్మణ్ చెప్పాలా శేఖర్ సురేష్ కొండల్ రెడ్డి బాబూ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ కార్యసిద్ధి ఆంజనేయస్వామి జయంతి మహెూత్సవం



**గజ్వేల్ మే 22( మన వార్త ప్రతినిధి జీ మురళి)**

శ్రీ ఆంజనేయ స్వామి జయంతి సందర్భంగా గురువారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ పాండవుల చెరువు కట్టపై వెలసిన శ్రీ కార్యసిద్ధి ఆంజనేయస్వామి ఆలయం వద్ద శ్రీ ఆంజనేయస్వామి జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు, ఉదయం సుప్రభాత సేవ, గణపతి పూజ, హెూమం నిర్వహించి మధ్యాహ్నం శివపార్వతుల కళ్యాణం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు మహా అన్నప్రసాదం అందజేశారు, ఈ సందర్భంగా వైదిక నిర్వాహకులు నంద బాల శర్మ, ఆలయ ప్రధాన అర్చకులు సాయి కృష్ణ శర్మ, బి ఆర్ ఎస్ నాయకులు నర్సింగరావు మాట్లాడుతూ అందరికీ శ్రీ ఆంజనేయ స్వామి జన్మోత్సవ శుభాకాంక్షలు తెలిపారు, శ్రీ కార్యసిద్ధి ఆంజనేయస్వామిని దర్శించుకుంటే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు చేకూరుతాయని ప్రతి ఒక్కరు శ్రీ కార్యసిద్ధి ఆంజనేయస్వామి దర్శించుకుని స్వామివారి కృపా కటాక్షాలకు పాత్రులు కావాలని కోరారు, ఈ కార్యక్రమంలో గుంటుకు బిక్షపతి, మామిడి రాములు, జనార్ధన్ రెడ్డి,గుంటుకు మల్లేశం ,రాజు, శ్రీనివాస్, ఆయిల వేణు, నాగరాజు నేత,గంగిశెట్టి రాజు, గంగిశెట్టి కృష్ణ, అమర నాగేందర్,సుధాకర్, మహా అన్న ప్రసాదం దాత గుంటుకు ప్రసాద్ కుటుంబ సభ్యులు, శ్రీ కార్యసిద్ధి ఆంజనేయస్వామి ఆలయ నిర్వాహకులు, భక్తులు, హనుమాన్ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం రాశులను పరిశీలించిన బిఆర్ఎస్ నేతలు



**-ప్రభుత్వం వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి ు ఎమ్మెల్సీ యాదవ రెడ్డి..**

**గజ్వేల్ మే 22 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో గురువారం అకాల వర్షంతో తడిసిన వరి ధాన్యం రాశులను పరిశీలించిన ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, ఎఫ్డిసి మాజీ చైర్మన్ ప్రతాపరెడ్డి, మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళి బిఆర్ఎస్ నాయకులు అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా ఈ కాంగ్రెస్ అసమర్ధ పాలనను ప్రజలంతా గమనిస్తున్నారు యాసంగిలో పండించే పంటను ఈ ప్రభుత్వం సకాలంలో కొనుగోలు చేస్తే లేదు అంటే వానకాలంలో పండించే పంటను ఇంకేం కొనుగోలు చేస్తారని మా రైతు సోదరులంతా గమనిస్తున్నారు. ఈనాడు యావత్ తెలంగాణ ప్రజలు కూడా ఉమ్మడి రాష్ట్రంలో కరెంటు లేక భూగర్భ జలాలు ఇంకిపోయి ఎన్నో ఇబ్బందులు పడి వాళ్ళ ఇంటి మట్టుకు కూడా పండించుకోలేని పరిస్థితి నుంచి ఈ రోజు ప్రభుత్వమే కొనుగోలు చేయలేని పరిస్థితి దాక కెసిఆర్ నాయకత్వంలో కాళేశ్వరం పుణ్యమా అని ఈరోజు రైతులు మంచిగా బతుకుతుంటే ఓర్వలేక మనమందరం చూస్తున్నాం ఏదో చిన్న పరులు వచ్చినయని చెప్పేసి వాళ్లకు చేతకాక డైవర్టింగ్ పాలిటిక్స్ చేస్తూ కెసిఆర్ పేరు బద్నాం చేసే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తుంది. మీరు ఎన్ని ఎంక్వయిరీలు పెట్టుకున్న ఇన్ని నోటీసులు ఇచ్చిన ఇబ్బంది లేదు ప్రభుత్వాన్ని మేము కోరేది ఒకటే రైతులు ఆరుగాలం కష్టం చేసి పండించిన పంటను సకాలంలో కొనుగోలు చేసి గత ప్రభుత్వం కేసీఆర్ గారు కరోనా టైంలో కూడా ఒక మనిషి ఒక మనిషి కలుసుకోలేని టైములో గ్రామ గ్రామాన కొనుగోలు కేంద్రం పెట్టి వడ్ల కొనుగోలు చేసి వాటికి వారం రోజుల్లోనే వారి ఖాతాలో డబ్బులు జమ చేయడం జరిగింది. వడగండ్ల వాన పడి కొంత నష్టపోయారు రైతులు, ఇప్పుడు అకాల వర్షం తోటి చాలా మంది 20 రోజులు, 30 రోజులు మన రైతు సోదరులు సోదరీమణులు ఇక్కడ వివరించడం జరిగింది. ఇప్పటికైనా కండ్లు తెరిచి సరిపడా బార్ దాని ఇచ్చి సరిపడా లారీలను ఇచ్చి ఈ రైతులకు నష్టం జరగకుండా వెంటనే వడ్ల కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని కోరుకుంటున్నాం లేని పక్షంలో టిఆర్ఎస్ పార్టీ ఆదేశాల మేరకు రైతులను సమకూర్చుకొని పెద్ద ఎత్తున ధర్నా చేసి రైతులకు అండగా నిలుస్తామని చెప్పుకుంటున్నాం రైతులు అధైర్యపరవద్దని పేర్కొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఒక వ్యక్తికి 3 రోజుల జైలు శిక్ష



**గజ్వేల్ మే 22( మన వార్త ప్రతినిధి జీ మురళి)**

గజ్వేల్ ట్రాఫిక్ పోలీసుల వాహన తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 05 మందికి ? 6,500/- వేల రూపాయల జరిమానా, ఒక వ్యక్తికి 3 రోజుల జైలు శిక్ష గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్, మరియు ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా, 05, మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా లిఈరోజు గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీమతి స్వాతి గౌడ్, మేడమ్ గారి ముందు హాజరుపరచగా విచారణ చేసి 05 మందికి ? 6,500/-వేల రూపాయల జరిమాన, ఒక వ్యక్తికి 3 రోజుల జైలు శిక్ష విధించారు.జైలు శిక్ష పడిన వారి వివరాలు మోతె లక్ష్మణ్ తండ్రి బిక్షపతి, గ్రామం శ్రీగిరిపల్లి మండలం గజ్వేల్.ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మురళి మాట్లాడుతూలి మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.


## ఉపాధ్యాయుల శిక్షణ శిబిరాన్ని సందర్శించిన జిల్లా విద్యాధికారి రాధా కృష్ణ



**నార్సింగ్మే 22(మన వార్తా ప్రతినిధి నరేందర్)**

నార్సింగ్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల శిక్షణ శిబిరం నేడు 3వ రోజు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల శిక్షణ శిబిరన్ని జిల్లా విద్యాధికారి ప్రొఫెసర్ రాధాకృష్ణ సందర్శించారు, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేయడం జరిగింది పిల్లల అభ్యసన సామర్థ్యలను పెంచాలని సూచించడం జరిగింది ఈ కార్యక్రమం లో గంగబాయి రిసోర్స్ పర్సన్స్ వాసు, రాజు,కిష్టయ్య, శ్రీనివాస్, లావణ్య, గీత భవాని, సాయి నవీన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్తంభం పెల్లి సాయిబాబా గుడిని సందర్శించిన శివ సాయి దత్తపీఠాధిపతులు



**వేములవాడ మే 22 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**

వేములవాడ స్తంభంపల్లిలోని సాయిబాబా గుడి ని శివ సాయి దత్త పీఠాధిపతులు సందర్శించారు అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ అభివృద్ధి గురించి చర్చించడం జరిగింది ఆలయ విస్తరణ కార్యక్రమంలో భక్తులు సహాయ సహకారాలు అందించాలని భక్తులను కోరారు ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ గంగాధర నందాది స్వామి, శ్రీశ్రీశ్రీ అనసూయ మాత, శ్రీశ్రీశ్రీ రామానంద గిరి స్వామి, శ్రీశ్రీశ్రీ దేవదాసు స్వామి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## స్తంభంపల్లి సాయిబాబా ఆలయంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం



**వేములవాడ మే 22 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

వేములవాడ స్తంభం పెల్లి సాయిబాబా గుడిలో సద్గురువారం సందర్భంగా శ్రీశ్రీశ్రీ దేవదాసు స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది అనేకమంది భక్తులు సాయిబాబా వారిని దర్శించుకోవడం జరిగింది అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగాశ్రీ శ్రీ శ్రీ దేవదాసు స్వామి వారు మాట్లాడుతూ ప్రతి గురువారము ప్రత్యేక పూజలు సాయిబాబా వారికి నిర్వహిస్తామని అలాగే అన్నప్రసాద వితరణ కూడా చేస్తామని శ్రీ శ్రీ శ్రీ దేవదాసు స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో కమలాకర్ రెడ్డి, కర్ణాకర్, లక్ష్మీపతి గౌడ్, గణేష్, రాములు, రామకృష్ణ, యాదగిరి, పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



**జహీరాబాద్, మే 22 (మన వార్తా)**: గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందినట్లు జహీరాబాద్ పట్టణ ఎస్ఐ యం కాశీనాథ్ మీడియాకు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 21 రాత్రి సుమారు 10:30 గంటల సమయంలో జహీరాబాద్ పట్టణ శివారు ఇంద్ర ప్రస్తా కూడలి రోడ్డు సమీపంలో గుర్తు తెలియని మగ వ్యక్తి (33) ని గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టగా బలమైన గాయాలు అయ్యి అక్కడికక్కడే మరణించాడు. అట్టి వ్యక్తి మృతదేహాన్ని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి మార్చురి గది లో భద్ర పరిచి, పెట్రోలింగ్ చేస్తున్న రాజు హోమ్ గార్డ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## శివాలయంలో హనుమాన్ చాలీసా పారాయణము



**జమ్మికుంట, మే 22( మన వార్త ప్రతినిధి):**

హనుమాన్ జయంతోత్సవం సందర్భంగా 11 సార్ల హనుమాన్ చాలీసా పారాయణం.హనుమాన్ జయంతి సందర్భంగా అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు మరియు భవాని భజన మండలి వారి ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం(బొమ్మల గుడి) దేవాలయంలో జై వీరహనుమాన్ కు పంచామృతాలతో అభిషేకం అర్చనలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు మండ లేముల వేణుగోపాల శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని 11సార్లు హనుమాన్ చాలీసా పారాయణము చేశారు.అనంతరం తీర్థ ప్రసాదం వితరణ చేసారు.

## హన్మకొండ నూతన ఏసీపీగా బాధ్యతలు చేపట్టిన నరసింహరావు




**హనుమకొండ మే22(మనవార్త ప్రతినిధి)**:రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు హన్మకొండ డివిజన్ నూతన ఏసీపీగా నరసింహారావు నేడు బాధ్యతలు చేపట్టారు. అనంతరం వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్‌ను పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏసీపీ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలను అందజేశారు. 1995 ఎస్సై బ్యాచ్‌కు చెందిన నరసింహరావు గతంలో హన్మకొండ, జనగామ, నర్సంపేట ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసాడు.

## పాఠశాలల పునర్నిర్మాణానికి కేటాయించిన నిధులను రద్దు చేయడం సిగ్గుచేటు




**-దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి...**

**నార్సింగి మే 22(మన వార్త ప్రతినిధి నరేందర్)**

దుబ్బాక నియోజక వర్గం లోనే అతి పెద్ద గ్రామ పంచాయితీ, నియోజకవర్గ సరిహద్దు అయిన నార్సింగి గ్రామ పంచాయితీ ని పట్టించుకునే నాథుడే లేడని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మండి పడ్డారు. గురువారం మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడారు. శిధిలావస్థలో ఉన్న పట్టణ కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల నూతన భవన్ నిర్మాణం కోసం తమ ప్రభుత్వ హయాం లో నిధులు మంజూరు చేస్తే ఈ ప్రభుత్వం నిలిపి వేశారని అన్నారు. పాఠశాల భవనాన్ని కూల గొట్టి నూతన భవనం నిర్మాణం ప్రారంభించిన అనంతరం అధికారులు వచ్చి పనులను నిలిపి వేశారని, దాని వల్ల అందులో చదివే దాదాపు 180 మంది విద్యార్థులు దిక్కు తోచని స్థితిలో ఉన్నారని, నిధులు మంజూరు అయి, టెండరు ఖరారు జరిగి నిర్మాణ దశలో ఉన్న భవన నిర్మాణ పనులకు నిధులను నిలిపి వేయడం ఎంత వరకు సమంజసం అని అన్నారు. జాతీయ రహదారి 44 పక్కన ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేస్తే దాన్ని కూడా నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోనే పాఠశాల, జూనియర్ కళాశాల నిర్వహిస్తుండడం తో విద్యార్థులకు ఇబ్బందులు కలుగుతున్నాయని అన్నారు. 40 లక్షల నిధులతో ఉన్నత పాఠశాల ఆవరణలో ఎంఈఓ భవనం కూడా మంజూరు అయ్యిందని, విద్యార్థులకు ఇంకా ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు. ఈ విషయాన్ని గమనించిన తాను స్వయంగా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ తో మాట్లాడి కళాశాల, ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల నిర్మాణం కోసం నిధులను మంజూరు చేయిస్తే, ఇప్పుడు అధికారుల నిర్లక్ష్యం వల్ల దాదాపు వేయి మంది విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని అన్నారు. వచ్చే నెలలో పాఠశాలల విద్యాసంవత్సరం మొదలవుతుందని, జిల్లా కలెక్టర్, సంభందిత అధికారులు, విద్యావ్యవస్థ ఇకనైనా స్పందించి సమీక్షా నిర్వహించాలని, ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలని పేర్కొన్నారు. విద్యావ్యవస్థ పై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని వ్యతిరేకిస్తున్నామని, ఎప్పటిలోగా, ఎలా సమస్యను ప్రిష్కరిస్తారో విద్యా శాఖ మంత్రి, జిల్లా కలెక్టర్ వివరిస్తూ శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ షేక్ కరీం, తాజా మాజీ జెడ్పీటీసీ బాణాపురం కృష్ణా రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మైలారం బాబు, మజా వైస్ ఎంపీటీసీ ఆకుల మల్లేశం గౌడ్, కాసులాపూర్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల శిక్షణ శిబిరాన్ని సందర్శించిన డీఈఓ



**జహీరాబాద్, వే 22 (మన వార్తా)**: జహీరాబాద్, మొగుడంపల్లి మండలాలలో జరుగుతున్న ఉపాధ్యాయుల శిక్షణ శిబిరాన్ని జిల్లా విద్యాధికారి ఎస్ వెంకటేశ్వర్లు సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయు లకు పలు సూచనలు చేస్తూ, శిక్షణ యొక్క ప్రధాన ఉద్దేశాలు, శిక్షణ ప్రాముఖ్యతను తెలియజేశారు. శిక్షణ ద్వారా విద్యార్థుల బోధన సామర్థ్యాల పెంపుదలకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. అనంతరం శిధిలావస్థలో ఉన్న జహీరాబాద్ మండలం మల్చల్మ ఉన్నత పాఠశాలను పరిశీలించి, మొగుడంపల్లి మండలంలో కొత్తగా నిర్మిస్తున్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం పనులను పరిశీలించారు. డీఈఓ తో పాటు సమగ్ర శిక్ష కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి వెంకటేశం, జిసిడిఓ సుప్రియ, జహీరాబాద్, మొగుడంపల్లి మండలాల విద్యాధికారులు బసవరాజ్, జాఫర్, రిసోర్స్ పర్సన్ లు పాల్గొన్నారు.

# దళితుల అభ్యున్నతికి భాగ్యరెడ్డి వర్మ ఎనలేని కృషి చేశారు



**-కమిషనర్ మహమ్మద్ అయాజ్..**

**జమ్మికుంట, మే 22( మన వార్త (ప్రతినిధి):** దళిత వైతాళికుడిగా పేరుగాంచిన భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. గురువారం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అధ్యక్షతన మున్సిపల్ సిబ్బంది భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ దళితుల అభ్యున్నతి కోసం స్వతంత్ర రాకముందు నుండే 1906 నుండి 1930 వరకు అనేక సంఘ సంస్కరణలు చేపట్టి, ఆంధ్రా సభ అనే సంస్థను స్థాపించి, 23 దళిత మహిళల హాస్టల్ లను ఏర్పాటు చేసి వారి అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప వ్యక్తి ఆయన అన్నారు. అందులో భాగంగానే దళితుల అభ్యున్నతికి సాంఘిక, సంక్షేమ కార్యక్రమాలు, దళిత మహిళల అభ్యున్నతి ఆయన ఎంతగానో కృషి చేశారన్నారు. నేటి యువతరం ఆయన చూపిన బాటలో నడిచి, సమసమాజ స్థాపనకు కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ నరేష్, వికాస్ , ఆర్.ఐ. భాస్కర్, సినియర్ అసిస్టెంట్ వాణి,టీపీబీ ఓ దీపికా, ఎస్ ఐ. మహేష్,వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్,కుమార్, మొగిలయ్య, పాషా, కుమార్ ,రాజేందర్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యం రైస్ మిల్లకు తరలింపు



**గంభీరావుపేట, మే 22 మన వార్త ప్రతినిధి.**

గంభీరావుపేట మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేయగా వర్షాల మూలంగా ధాన్యాన్ని తడిచి మొలకెత్తిన మిగిలిన ధాన్యాన్ని గురువారము రైస్ మిల్లర్లకు తరలించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన లో ఏ ఒక్క రైతు కంటనీరు పెట్టకూడదని ఉద్దేశంతో ఎప్పటికప్పుడు తగు చర్యలు చేపడుతున్నట్లు మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు హమీద్ అన్నారు. ఎవరిని ఇబ్బంది పెట్టకుండా పరిష్కార మార్గం వెతికి ప్రతి ఒక్క రైతును కాపాడుకునేందుకు ప్రభుత్వంలోని అధికార యంత్రాంగం పనిచేస్తున్నట్లు తెలిపారు. రైతు కళ్ళలో ఆనందం కనిపించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. తహసిల్దార్ మారుతి రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి, మాజీ ఎంపీటీసీ భూమరాజం లతోపాటు ఐకెపి సిబ్బంది దగ్గరుండి తడిసిన ధాన్యాన్ని రైస్ మిల్ కు తరలించారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన రాష్ట్ర మంత్రి



**జహీరాబాద్, మే 22 (మన వార్తా):** జహీరాబాద్ నియోజకవర్గం ప్రాంతంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడానికి వస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన ఏర్పాట్లను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదరం రాజనరసింహ, ఎంపి సురేశ్ శెట్కార్ తో కలిసి పరిశీలించారు. మంత్రి తో పాటు తెలంగాణ సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ ఇంచార్జీ చంద్రశేఖర్, జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సిద్ధం ఉజ్వల్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు, నాయకులు ఉన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన గ్రామంచాయతీ ఉద్యోగులు



**హసన్ పర్తి మే 22(మన వార్త ప్రతినిధి):** ఇటీవల మరణించిన దావ రాజేందర్ స్వగృహం సీతా నాగారం వెళ్ళి రాజేందర్ చిత్ర పటానికినివాళు లర్పించి, వారి కుటుంబభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి. రాజేందర్ భార్య స్వప్న, కుమారుడు విద్యాసాగర్ కు గ్రామంచాయతీ ఉద్యోగుల పక్షాన పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కారోబార్, బిల్ కలెక్టర్ల ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చాతల్ల సదానందం, పంచాయతీ కార్యదర్శుల సంఘం రాష్ట్ర నాయకులు గుండ్లపెల్లి వెంకన్న గౌడ్,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బండి రజిని కుమార్,జిల్లా అధ్యక్షులు తగరం శివ,హాసన్ పర్తి మండల కార్యదర్శి కుక్కముడి నరేష్,మాజీ సర్పంచ్ దావ రవి,మధు,ఎలుకటి చుక్కయ్య తదితర గ్రామపంచాయతీ ఉద్యోగులు ఉన్నారు.

# ఏ సిపి కి సన్మానం..



**జమ్మికుంట, మే 22( మన వార్త (ప్రతినిధి):**

హుజురాబాద్ డివిజన్ ఏసిపి గా బాధ్యత స్వీకరించిన మాధవి ని గురువారం జమ్మికుంట మున్సిపల్ మాజి వైస్ చైర్మన్,కౌన్సిలర్లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ స్వప్న కోటి, మాజీ కౌన్సిలర్లు బొంగోని వీరన్న ,మారపల్లి బిక్షపతి, మేడిపల్లి రవీందర్, పొన్నగంటి సారంగం, దేశిని రాధా సదానందం పాల్గొన్నారు.

# లారీ లారీలోని సామాగ్రిని దొంగలించినటువంటి వ్యక్తులపై కేసు నమోదు



**హనుమకొండ మే22(మనవార్త (ప్రతినిధి):**డిప్యూటీ స్టేట్ టాక్స్ ఆఫీసర్ ఏ శ్రీధర్ రావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినటువంటి పోలీసులు కేసు వివరాల్లోకి వెళితే ఎటువంటి అనుమతులు లేకుండా గూడ్స్ తరలిస్తున్నటువంటి లారీ నెంబర్ %ూ 05ఖూ% 6878 ని డిప్యూటీ స్టేట్ టాక్స్ ఆఫీసర్ సీజ్ చేసి వారి ఆధీనంలో పెట్టుకోగా ఎవరూ లేని సమయంలో లారీ కి సంబంధించినటువంటి డ్రైవర్ కే సతీష్ తండ్రి చంద్రయ్య కోదాడ కు చెందిన వ్యక్తి ఓరుగల్లు పెట్రోల్ పంపు రోడ్డు నుండి ఇటువంటి సమాచారం లేకుండా మరియు ఎటువంటి అనుమతులు లేకుండా ఈనెల 17 వ తారీఖున ఉదయం సమయంలో ఎటువంటి పెనాల్టీ చెల్లించకుండా దొంగతనంగా తీసుకెళ్లడం జరిగింది, దీనిపై కేసు నమోదు చేసిన సుబేదారి పోలీసులు 72 గంటల్లో లారీని మరియు డ్రైవర్ని పట్టుకోవడం జరిగింది మరియు డ్రైవర్ ని ఈరోజు రిమాండ్ కు తరలించడం జరిగింది. ఈ కేసు దర్యాప్తులో ప్రతిభ కనబరిచిన ఎస్ఐ డీవీ పని మరియు క్రైమ్ కానిస్టేబుల్ ఏం.ప్రభాకర్ ని అభినందించిన సుబేదారి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి.

# దళితోద్యమ స్ఫూర్తి ప్రదాత భాగ్యరెడ్డి వర్మ 137 వ జయంతి వేడుకలను



**గంభీరావుపేట. మే 22 మన వార్త ప్రతినిధి.**

గంభీరావుపేట మండల కేంద్రంలో జై తెలంగాణ మాల మహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈఋ సందర్భంగా దోసల చంద్రం మాట్లాడుతూ భాగ్యరెడ్డి వర్మ ఆశయాలను కొనసాగించాలని ఆయనను కొనియాడారు.ఆది ఆంధ్ర సభ స్థాపకుడు 1906-1933 మధ్య హైదరాబాద్ సంస్థానంలో 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించి వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశారు.రెండు తెలుగు ప్రాంతాల్లో మొదటి పబ్లిక్ ఇంటలెక్చువల్ పౌర సమాజం తరఫున ప్రభుత్వాలను నిలదీసిన సంస్కర్త విద్యాసాధకుడు భాగ్యరెడ్డి వర్మ ఆంధ్ర ప్రాంతంలోనూ అత్యంత ప్రజాదరణ పొందిన దళిత నాయకుడు 1906 నుంచి 1939 లో చనిపోయే వరకు అనారోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా సభలు సమావేశాలు నిర్వహించారు దేశవ్యాప్తంగా కొన్ని వేలమంది దళిత ఉద్యమ కారులను దండుగ తయారు చేసిండు నిజానికి రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ దళిత ఉద్యమాలకు శ్రీకారం చుట్టిం డు హైదరాబాదుకు చెందిన సంఘసంస్కర్త భాగ్యరెడ్డి వర్మ అధ్యక్షునిగా మొట్టమొదటిసారిగా 1917 నవంబర్ మూడు నాలుగు ఐదు తేదీల్లో విజయవాడలో ఆది ఆంధ్ర మహాసభ జరిగింది ఈ సభ స్ఫూర్తితోనే ఆంధ్ర ప్రాంతంలో దళిత చైతన్య ఉద్యమాలు ప్రారంభమయ్యాయి భాగ్యరెడ్డి వర్మ దేశంలోనే మొట్టమొదటిసారిగా దళితుల కోసం సంఘాన్ని స్థాపించిన మార్గదర్శి ఈయన 1906 లోనే హైదరాబాదులో జగన్ మిత్రమండలి ఏర్పాటు చేసి దళితుల అభ్యున్నతికి కృషి చేసిండు అశ్రుశ్యత నివారణకు మూఢాచారాలకు దేవదాసి జోగిని ఆచారాలకు వ్యతిరేకంగా పోరాటం చేసిండు విద్య ద్వారానే దళితులకు మెరుగైన జీవితం గౌరవం దక్కుతుందని భావించి వారికోసం పాఠశాలలు ఏర్పాటు చేసిండు సాహితీ సృజన చేసిండు పత్రికలను స్థాపించింది గ్రంథాలయ ఉద్యమాన్ని నిర్మించిండు గ్రంథాలయాలను ఏర్పాటు చేసిండు 1888 మే 22న హైదరాబాదులో పుట్టిన ఈయన 1939 ఫిబ్రవరిలో చనిపోయిండు కేవలం 50 ఏళ్లు మాత్రమే జీవించిన ఈయన 30 ఏళ్లు దళితుల అభ్యున్నతికి దారపోసిండు. ప్రజల ప్రాథమిక హక్కుల కోసం నినాదించిండు 1913 నుంచి హైదరాబాదులో తాను బతికున్నంత కాలం బుద్ధ జయంతిని క్రమం తప్పకుండా నిర్వహించాడు బౌద్ధమత వ్యాప్తికి కృషి చేసిండు బ్రహ్మ సమాజంతో మమేకమై పని చేసిండు జీవ రక్ష జ్ఞాన ప్రచారక మండలి ఏర్పాటు చేసి జీవహింసకు వ్యతిరేకంగా ప్రచారాన్ని నిర్వహించాడు భాగ్యనగర్ పేరిట పత్రికను స్థాపించి ప్రజలను ముఖ్యంగా ఆధిపత్య కులాల వారిని చైతన్యపరిచేందుకు కృషి చేసిండు ఇట్లా బహుముకాలుగా పనిచేసిన భాగ్యరెడ్డి వర్మ జయంతిని ఇకనుంచి ప్రభుత్వం క్రమం తప్పకుండా అధికారికంగా నిర్వహించాలని మొన్న 12వ(12.05.2025 తేదీన ఉత్తర్వులు జారీ చేసింది ఇది ఆహ్వానించదగిన పరిణామం గతంలో ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం దరఖాస్తు చేసుకున్న తర్వాత జయంతి నిర్వహణపై ఉత్తర్వులు వెలువడేవి ఇప్పుడు అవసరం లేకుండా కొత్తగా ఉత్తర్వులు జారీ అయినాయి.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దోసల ఉపేంద్ర జిల్లా ప్రధాన కార్యదర్శి ఏగదండి స్వామి నర్మల మాజీ సర్పంచ్ ఏడబోయిన రాజు మండల అధ్యక్షులు లక్కం బాబు జిల్లా నాయకులు బార ధనరాజ్ దోసల రామచంద్రం బంటు శంకర్ దోసల శంకర్ తోడేటి సుదర్శన్ బరిగేల సురేష్ పత్తిరి సతీష్ బరిగెల సోమేష్ తదితరులు పాల్గొన్నారు

# మావోయిస్టులతో చర్చలు జరపాలి..



**-చెల్పూరి రా...**

**జమ్మికుంట/ ఇళ్ళందకుంట, మే 22( మన వార్త (ప్రతినిధి):**

ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను కాల్చి చంపడంపై సీపీఐ(ఎం) ఖండిస్తు%శీ%దని,కేంద్రం ప్రభుత్వం శాంతిచర్చలు జరపాలని సిపిఐ(ఎం) పార్టీ ఇల్లంతకుంట మండల కార్యదర్శి చెల్పూరి రాము ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.చత్తీస్‌ఘడ్‌లోని నారాయణపూర్ అడవుల్లో మావోయిస్టు పార్టీ అగ్రనేత నంబాల కేశవరావుతోపాటు 27 మంది మావోయిస్టులను కేంద్ర బలగాలు కాల్చి చంపడాన్ని సీపీఐ(ఎం) పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఒకవైపు మావోయిస్టులు చర్చలు జరుపుదాం, శాంతియుతంగా సమస్యను పరిష్కరిద్దాం, ఆయుధాల విషయాన్ని కూడా చర్చిద్దామంటూ కేంద్ర ప్రభుత్వానికి అనేకసార్లు విజ్ఞప్తి చేశారనీ, లేఖలు రాశారని గుర్తు చేశారు. అయినా కేంద్ర ప్రభుత్వం మూర?ంగా నక్సలైట్లను అదేవిధంగా ఆ పేరుతో గిరిజనులను కాల్చి చంపే నరహంతక చర్యలకు పాల్పడుతున్నదని విమర్శించారు. గత నాలుగు నెలల నుండి కేంద్ర బలగాలు చత్తీస్గడ్ జార?ండ్ తెలంగాణ మహారాష్ట్ర సరిహద్దుల్లో కుబింగ్ పేరుతో దాదాపు 500 మంది నక్సలైట్లను చంపినామని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ప్రెస్ మీట్ పెట్టడం అదేవిధంగా 2026 మార్చి 31 వరకు ఈ దేశంలో నక్సలైట్లను చంపుతామని డెడ్ లైన్ పెట్టడం సరైన విధానం కాదని మావోయిస్టులు ఈ దేశంలోనే అట్టడుగు వర్గాలకు వారి సమస్యలను పరిష్కరించాలని వారు అడవి బాట పట్టారని వారితో చర్చలు జరిపి ప్రజా సమస్యలు పరిష్కరించాలని పేర్కొన్నారు. మావోయిస్టు పార్టీ ఆల్ ఇండియా కార్యదర్శి నంబాల కేశవరావు గారిని పట్టుకుని చంపి ఎన్కౌంటర్లు మృతి చెందారని తప్పుడు సంకేతాలు ఇస్తున్నారని చత్తీస్ఘడ్ అడవుల్లో కార్పొరేట్ సంస్థలకు అక్కడ ఉండే ఖనిజ సంపాదనంతా ధారాదత్తం చేయడానికి ఆటంకంగా ఉన్నది కాబట్టి ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా మావోయిస్టుల చర్చల ప్రతిపాదనపై సానుకూలంగా స్పందించి శాంతియుత వాతావరణానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అమాయక ప్రజలపై సాగిస్తున్న నరమేధానికి స్వస్తి పలకాలని కోరారు.

# సరస్వతి పుష్కరాల్లో పాల్గొన్న దుర్గా ప్రసాద్



**గజ్వేల్ మే 22 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షుడు దుర్గా ప్రసాద్ గురువారం కాళేశ్వరం శ్రీ సరస్వతి పుష్కరాల్లో పాల్గొని త్రివేణి సంగమం లో పుణ్య స్నానం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మ అనుగ్రహంతో అందరూ బాగుండాలని 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే పుష్కరాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని, పవిత్ర నది స్నానం చేయడం ఒక అపురూప ఘట్టం అని, పుష్కర సమయంలో నది స్నానం ఆచరించడం మహా పుణ్యం అని పురాణాలు చెబుతున్నాయని అన్నారు.

# ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి కార్పొరేట్ కళ



**గజ్వేల్ మే 22 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

గజ్వేల్ పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి కార్పొరేట్ కళ సంతరించుకోనుంది. ఈ మేరకు తెలంగాణ వైద్యవిధాన పరిషత్ బ్రాండింగ్ పథకానికి ఈ ఆస్పత్రిని ఎంపిక చేసింది. తెలంగాణ స్టేట్ మెడికల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వ ర్యంలో కార్పొరేట్ స్థాయిలో ఆస్పత్రిలో మౌలిక వసతులు, సుందరీకరణ, ఆధునికీకరణ పనులు చేపట్టనున్నారు. ఈ మేరకు గురువారం డీసీహెచ్ఎస్ డాక్టర్ అన్నపూర్ణ, టీఎస్ఎంఐడీసీ ఇంజినీరింగ్ విభాగం అధికారులు జిల్లా ఆసుపత్రిని సందర్శించారు. ఆస్పత్రి అసిస్టెంట్ డైరెక్టర్ జయశ్రీ, ఆర్ఎంవో డాక్టర్ రాము తో చర్చించారు. అనంతరం డి సి హెచ్ డాక్టర్.అన్నపూర్ణ మాట్లాడుతూ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో అవసరమైన మౌలిక వసతులు, సుందరీకరణ, పార్కింగ్, ఓపీ, ఐపీ బ్యూటిఫికేషన్, ఫైర్సేఫ్టీ, గార్డెనింగ్ తదితర పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. ఇంజినీరింగ్ వి భాగం అధికారులు రూపొందించిన నివేదికను టీవీవీపీ కమీషనర్ కు అందిస్తామన్నారు. ఆపై ప్రభుత్వ ఆదేశాల మేరకు పనులు చేపడతామని చెప్పారు.

## కీర్తిశేషులు ఉడెం నారాయణరెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమం



**గజ్వేల్ మే 22 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఉడెం శ్రీనివాస్ రెడ్డి తండ్రి కీర్తిశేషులు ఉడెం నారాయణ రెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమం గురువారం గజ్వేల్ లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొని కీర్తిశేషులు ఉడెం నారాయణరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ అనంతరం వారు మాట్లాడుతూ కీర్తిశేషులు ఊడెం నారాయణరెడ్డి ఒక రైతుగా ఒక క్రియాశీల కాంగ్రెస్ నాయకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకొని గత సంవత్సరం పరమపదించారని వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ, కీర్తిశేషులు నారాయణరెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, నాయకులు ఉడెం సారిక శ్రీనివాస్ రెడ్డి, గాడిపల్లి శ్రీనివాస్,పంజాల రమేష్ గౌడ్,గజ్వేల్ నియోజక వర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజార్, కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ, గుండు లక్ష్మణ్,అజ్గర్,సుఖేందర్ రెడ్డి, చెప్యాల శేఖర్,దయ్యాల యాదగిరి, శివులు, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడలో గజ్వేల్ హనుమాన్ స్వాములు మాల విరమణ



**గజ్వేల్ మే 22 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్ధిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామానికి చెందిన హనుమాన్ మాల ధారణ స్వాములు గురువారం విజయవాడ కనకదుర్గ ఆలయాన్ని దర్శించుకుని అనంతరం, శ్రీ దుర్గాప్రసాద్ స్వామి పీఠాధిపతి ఆధ్వర్యంలో హనుమాన్ మాలవిరమణ చేశారు, ఈ సందర్భంగా హనుమాన్ స్వాములు మాట్లాడుతూ అందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు, హనుమాన్ మాల ధారణ వల్ల మానసిక ప్రశాంతతతో పాటు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ఉంటాయని, శ్రీ దుర్గా ప్రసాద్ స్వామి పీఠాధిపతి సూచనల మేరకు హనుమాన్ మాల ధారణ చేయడం జరిగిందని, గజ్వేల్ నుండి ఎంతోమంది హనుమాన్ స్వాములు విజయవాడ వచ్చి మాలవిరమణ చేస్తున్నారని,హనుమాన్ మాల విరమణ కోసం కొండగట్టు హనుమాన్ దేవాలయం లో అన్ని ఏర్పాట్లు బాగున్నాయని అన్నారు

## ఉమెన్ ఫర్ ట్రీస్ కార్యక్రమం



**తూప్రాన్, మే 22 (మన వార్తా ప్రతినిధి. పి. ఆంజనేయులు గౌడ్)**
తూప్రాన్ మున్సిపల్ పరిధి పడాలపల్లి 11వ వార్డులో మెప్మా ఆధ్వర్యంలో ఉమెన్ పర్ ట్రీస్ కార్యక్రమం చేపట్టారు. అమృత్ మిత్ర కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ పాతూరు గణేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల ప్రతినిధులతో కార్యక్రమం చేపట్టారు. మొక్కలు నాటుట, వాటి సంరక్షణ ఆవశ్యకతను కమిషనర్ వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో మెప్మా సీవో ఆసియా, ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జమ్మికుంట తహశీల్దార్ గా వెంకట్ రెడ్డి



**జమ్మికుంట, మే 22 ( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట తహశీల్దార్ గా ఎన్ వెంకట్ రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టారు.సాధారణ బదిలీల్లో భాగంగా జమ్మికుంట తహశీల్దార్ గా ఎన్ వెంకట్ రెడ్డి గురువారం బాధ్యతలు చేపట్టారు.ఇంతకముందు ఇతను సిద్దిపేట లో విధులు నిర్వహించారు.ఇక్కడ పనిచేసిన తహసిల్దార్ రాజు బదిలీపై వెళ్ళగా నూతన తహశీల్దార్ గా వెంకట్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. నూతన తహసిల్దార్ కు సిబ్బంది పుష్ప గుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నూతన తసిల్దార్ మాట్లాడుతూ అందుబాటులో ఉంటూ వృత్తిరీత్యా ప్రజలకు సేవలందిఇస్తానని తెలిపారు.

## వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డిని కలిసిన రాజభద్రయ్య



**హనన్ వర్తి వేం 22(మన వార్త ప్రతినిధి):** టీ పీ సీ సీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డిని టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య గురువారం హైదరాబాద్ లో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రాజభద్రయ్య ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రస్తుతం ఉన్న రాజకీయ పరిస్థితుల గురించి చర్చించారు.కాంగ్రెస్ పార్టీలో గత 30సంవత్సరాల నుండి క్రీయాశీల రాజకీయాల్లో పనిచేస్తున్నందుకు రాజభద్రయ్యను జగ్గారెడ్డి ప్రశంసించారు. తనకు రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పదవి ఇప్పించుటకు సహకరించాలని రాజభద్రయ్య జగ్గారెడ్డిని కోరగా తప్పక నామినేటెడ్ పదవి ఇస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కొరకు పనిచేసిన వారికి,ఎన్నికల సమయంలో పదవులను త్యాగం చేసిన వారికి కాంగ్రెస్ అదీష్టానం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పక తగిన పదవి ఇస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బత్తుల మణిదీప్,కొండల్ రెడ్డి, దేవేందర్, కిరణ్ సాయి, శివ,బొడ్డు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ లో అమృత్ భారత్ స్టేషన్ పునరాభివృద్ధి కార్యక్రమం లో పాల్గొన్న కేంద్ర,రాష్ట్ర మంత్రులు



**వరంగల్ మే22(మనవార్త ప్రతినిధి):** వరంగల్ జిల్లా లో అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా పునరాభివృద్ధి చెందిన వరంగల్ రైల్వేస్టేషన్ ను భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ గా ప్రారంభించనున్న నేపథ్యంలో వరంగల్ రైల్వేస్టేషన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర భారీ ఉక్కు పరిశ్రమల శాఖ మంత్రి భూపతి శ్రీనివాస రాజు, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, ,ఎంపీ లు డీకే అరుణ,ఈటల రాజేందర్, కడియం కావ్య, నగర మేయర్ గుండు సుధారాణి,ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య,ఎమ్మెల్యే లు రేవూరి ప్రకాశ్ రెడ్డి , కే ఆర్ నాగరాజు, నాయిని రాజేందర్ రెడ్డి, యశస్విని రెడ్డి, జిల్లా కలెక్టర్ డా.సత్య శారద, బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే, రైల్వే ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పీసా గ్రామ సభ తీర్మానాన్ని జిల్లా అధికారులు గౌరవించాలి



**వెంకటాపురం మే 22 మనవార్త**
గురువారం రోజున వెంకటాపురం మండలం బిసి మల్లిగూడెం గ్రామపంచాయతీలో గ్రామ సభకు హాజరైన ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ కు వాడు గూడెం జి సర్వే నెంబరు 44 /పి లో కమ్మరిగూడెం ఆదివాసులకు అసైన్మెంట్ ద్వారా ఆదివాసులకు 33 మందికి అసైన్మెంట్ ద్వారా పట్టాలు మంజూరు చేశారని ఆ పట్టా ల్యాండ్ లో పాలెం ప్రాజెక్టు కాలువతో ఆదివాసీలు నష్టపోతున్నారని,అడిషనల్ కలెక్టర్ కు జీఎస్పి రాష్ట్ర కార్యదర్శి. పూనెం సాయి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జీఎస్పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి మాట్లాడుతూ వాడ గూడెం జి సర్వే నెంబరు 44/పి లో కమ్మరిగూడెం ఆదివాసీలకు అసైన్మెంట్ ద్వారా 33 మందికి 1986లో అసైన్మెంట్ చేశారని అన్నారు.అసైన్మెంట్ ద్వారా వచ్చిన భూమిని కమ్మరిగూడెం ఆదివాసీలు సాగు చేసుకుని జీవన ఉపాధి కొనసాగుతున్నారనిఅన్నారు. ఆదివాసుల పట్టా భూముల నుండి ప్రాజెక్టుల పేరుతో ఆదివాసీల పొట్ట కొట్టొద్దని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో కూడా ఆదివాసీలు భూములను కూడా ఈ ప్రాజెక్టుల పేరుతో లాక్కున్నారని ఆయన అన్నారు.ప్రాజెక్టుల పేరుతోనే ఆదివాసీలు అభివృద్ధి అయ్యారా లేక గిరిజనేతరులు అయ్యారా మాకు సమాధానం జిల్లా అధికారులు సమాధానం చెప్పాలని ఆయన అన్నారు. ఏజెన్సీ ఏరియా 5వ షెడ్యూల్ ఏరియాలో ఆదివాసి భూములు తీసుకోవాలంటే ఏజెన్సీ ఏరియాలో పెస గ్రామసభలు నిర్వహించాలని అన్నారు.ఈ పిసా గ్రామ సభలను అధికారులు గౌరవించాలని ఆ పెసా చట్టం పార్లమెంటు చట్టాన్ని జిల్లా అధికారులు మండల అధికారులు ఎందుకు గౌరవించడం లేదని ఆయన మండిపడ్డారు.ఈ కార్యక్రమం లో పూనెం గోవర్ధన్, వంశీ, నవీన్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి శ్రీసాయి హాస్పిటల్ అర్హత లేకున్నా ఆపరేషన్లు చేస్తు గర్భిణీ స్త్రీల ప్రాణాలతో చెలగాటం




**కల్వకుర్తి.మే.21. మన వార్త ప్రతినిధి**
**-నిమ్మకు నీరెత్తినట్టు వివరిస్తున్న సంబంధిత అధికారులు..**
కల్వకుర్తి పట్టణంలోని శ్రీ సాయి హాస్పిటల్ డాక్టర్ల నిర్లక్ష్యము తొ గర్భిణీ రేణుక మృతి చెందింది.శ్రీ సాయి హాస్పిటల్ డాక్టర్లకు గర్భిణీ స్త్రీలకు ఆపరేషన్ చేసే అర్హతలు లేకున్నా గర్భిణీ స్త్రీలకు ఆపరేషన్లు చేయడం ఈ హాస్పిటల్ లోనే ఇదివరకే డాక్టర్ల నిర్లక్ష్యం వల్ల గర్భిణీ స్త్రీలుచనిపోయినసంఘటనలు ఉన్నాయి.వెల్దండ మండలం కొట్ర గ్రామానికి చెందిన వెంకటేష్ తన భార్య రేణుక మొదటి కాన్పు కోసం కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ హాస్పిటల్ ఎదురుగా ఉన్న శ్రీ సాయి హాస్పిటల్ లోతనభార్యరేణుక(25)నుతీసుకెళ్లడం జరిగిందని స్కానింగ్ చేసివైద్యులుపరిశీలించికడుపులో బిడ్డకు రక్తప్రసరణ జరగడం లేదని చెప్పి ఆపరేషన్ చేసుకోవాలని సూచించారని అదే రోజు రాత్రి రేణుకకు ఆపరేషన్ చేశారని ఆడబిడ్డ జన్మించిందని రేణుక కు రక్తం తక్కువ ఉందని రక్తం తేమని ఆమె భర్తను ను నాగర్ కర్నూల్ పంపించడం జరిగిందని భర్త రక్తం తెచ్చి ఇవ్వగా అదే రాత్రి శ్రీ సాయి హాస్పిటల్ డాక్టర్ రక్తం ఎక్కించారని ఉదయం కల్వకుర్తి పట్టణంలోని వెంకటరమణ హాస్పిటల్ కి పాపను తీసుకెళ్లడం జరిగిందనిసాయంత్రంరేణుకకుమూత్రంరాకపోవడంతో శ్రీ సాయి హాస్పిటల్ డాక్టర్ కృష్ణ స్వయంగా ప్రైవేట్ అంబులెన్స్ కి ఫోన్ చేసి రేణుకను హైదరాబాద్ లోని మలక్ పేట యశోద హాస్పిటల్ కు తీసుకెళ్లాలని చెప్పాడని రేణుక భర్త బంధువులు ప్రవేట్ అంబులెన్స్ లో కాకుండా ఐక్యత ఫౌండేషన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అంబులెన్స్ లో హైదరాబాద్ లోని యశోద ప్రవేట్ హాస్పిటల్ కి తీసుకెళ్తే అక్కడ లక్ష రూపాయలు బిల్లు కట్టించుకున్నారని ఐదు లక్షలు పెట్టిన ప్రాణాలకు గ్యారెంటీ ఇవ్వలేమని చెప్పారని కల్వకుర్తి శ్రీ సాయి హాస్పిటల్ డాక్టర్ కూడా ఆ ప్రైవేట్ హాస్పిటల్ కి వచ్చాడని రాత్రి 9:30 నుండి 10 గంటల మధ్యలోరేణుకచనిపోయిందని హాస్పిటల్ డాక్టర్లు చెప్పారని రేణుక బంధువులు మీడియాతో మాట్లాడుతూ కల్వకుర్తి పట్టణంలోని శ్రీ సాయి హాస్పిటల్ డాక్టర్ ల నిర్లక్ష్యం వల్లే ఈ విధంగా జరిగిందని ఇంతకుముందు కూడా ఈ హాస్పిటల్ లోనే ఒక గర్భిణీవీరినిర్లక్ష్యంవల్లనేచనిపోయిందని రేణుక కాన్పు కోసం వస్తే అన్ని టెస్టులు5000 పెట్టి చేయించామని ఏదైనా ఉంటే టెస్టులు చూసి అప్పుడే శ్రీ సాయి హాస్పిటల్ డాక్టర్లు చెప్తే జాగ్రత్త పడే వాళ్ళమని రేణుక బంధువులు మీడియాకు వివరించారు.ఇప్పటికైనా సంబంధిత నాగర్ కర్నూల్ జిల్లా ఉన్నత అధికారులు. జిల్లా కలెక్టర్. స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోని శ్రీ సాయి హాస్పిటల్ పై చర్యలు తీసుకోవాలని వీరి నిర్లక్ష్యం వల్ల ఏ గర్భిణీ స్త్రీ ప్రాణాలు పోకుండా చూడాలని శ్రీ సాయి హాస్పిటల్ పై కల్వకుర్తి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని రేణుక కుటుంబ సభ్యులు అన్నాడు.

## ప్రజా ప్రభుత్వంలో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లులి



**మే 22 మనవార్తప్రతినిధి.**
**-తలకొండవల్లి మండలంలోని గ్రామాలలో గుడిసెలు లేని మండలం గా తీర్చిదిద్దడమే నా లక్ష్యం..**
ఎమ్మెల్యే కసిరెడ్డి తలకొండపల్లి మండలం జంగారెడ్డి పల్లి గ్రామంలో అర్హులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యపడుతుందని, పేదలకున్యాయంజరుగుతుందని, అర్హులైన పేదలందరికీ ఇండ్ల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని, సుస్థిర పాలన అందించే దిశగా మన ప్రియతమ నేత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుస్థిర పాలన సాగుతుందని, కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీతా నరసింహా ముదిరాజ్, తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకురి ప్రభాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఎమ్మార్వో, ఎంపీడీవో, స్పెషల్ ఆఫీసర్లు, గ్రామ మాజీ సర్పంచ్లు రాజేందర్ రెడ్డి, జంగయ్య, డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్, మండలంలోని మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మాజీ ఉపసర్పంచ్లు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు మహిళలు తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న చైర్పర్సన్ ముల్లి పావని



**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, మే 22, మనవార్త.**
హనుమాన్ జయంతి సందర్భంగా బాలాజీ నగర్ లోని గీత మందిర్ లో ఏర్పాటు చేసిన శ్రీ హనుమాన్ జయంతి ఉత్సవాల్లో పాల్గొని అన్న ప్రసాదం నిర్వహించిన ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్. ఈ సందర్భంగా మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ ముందుగా హిందు బంధు మిత్రులకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలుపుతూ గత 15 సంవత్సరాలనుండి ఇక్కడ భక్తులు హనుమాన్ మాల ధరించి ఎంతో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తారని అందులో నా వంతు కృషిగా 15 సంవత్సరాలనుండి అన్న ప్రసాదం చేసే అవకాశం కలుగుతునందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా వేల సంఖ్యలో భక్తులు ప్రజలు ఇక్కడికి వస్తారని తెలుపుతూ వారు అందరూ ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు వెంకట్ రెడ్డి, ఆలయ నిర్వహ కమిటీ సభ్యులు, హనుమాన్ మాల ధరించిన స్వాములు, వివిధ హోదాలో ఉన్న నాయకులు, భక్తులు, ప్రజలు,మీడియా మిత్రులు, తదితరులు పాల్గొన్నారు.